తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
25 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 327
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు



-మోడీ, కెసిఆర్ ఇద్దరూ తోడుదొంగలు

- తెలంగాణను ఢిల్లీలో తాకట్టు పెట్టిన కెసిఆర్
- రైతుల ఉసురు పోసుకున్న ప్రధాని మోడీ
- వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు
- అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తాం
- కడియం కావ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలి
- వరంగల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

తరంగాలు-హన్మకొండ,

ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, కేసీఆర్ తోడు దొంగలని విమర్శించారు. మేడిగడ్డ మేడిపండు అయ్యింది.. సుందిళ్ల సున్నం పెట్టిందని ఆరోపించారు. ప్రధాని మోదీపై హర్యానా రైతులు యుద్ధం -మిగతా 2 లో





## ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరో

- ఏడాదికొకరిని నియమించే యోచన
- మధ్యప్రదేశ్ ప్రచారంలో మోడీ ఎద్దేవా

తరంగాలు-భోపాల్,

'ఇండియా' కూటమి తరపున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది తేలకపోవడంతో ఏడాదికి ఒకరిని ప్రధాన మంత్రి చేసే ఆలోచనలో ప్రస్తుతం విపక్ష కూటమి ఉన్నట్టు తెలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్ లోని బేతుల్‌లో బుధవారంనాడు ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. ప్రధాని కుర్చీలో ఏడాదికో ప్రధానిని నిలపాలనే ఆలోచనలో ఇండియా కూటమి ఉన్నట్టు కథనాలు వస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో చేయాల్సిన పనులపై తాను కసరత్తు చేస్తుంటే, విపక్ష కూటమికి ప్రధాని అభ్యర్థిని కూడా ప్రకటించ లేకపోయిందన్నారు. ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది దేశానికి తెలియాలి. మావైపు నుంచి పదేళ్ల ట్రాక్ రికార్డుతో మోదీ మీ ముందే ఉన్నారు. విపక్షాలు పీఎం ఫేస్ కోసం వెతికి ఒక్కరినీ ఎంచుకోలేకపోయాయి. ఏడాదికో ఒకరిని ప్రధానిని చేసే ఆలోచన జరుగుతోందని మీడియాలో ఇప్పుడు కథనాలు -మిగతా 2 లో

## అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

- కరెంట్, నీళ్లు ఇవ్వలేని దుస్థితి
- బిఆర్ఎస్ హయాంలో కరెంట్ కష్టాలు లేవు
- మిగులు విద్యుత్ ఉండేలా చేసిన ఘనత మాది
- రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో
- బిఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తేనే కొట్లాడగలుగుతాం
- మిర్యాలగూడ సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



తరంగాలు-నల్లగొండ,

తెలంగాణలో అసమర్థులు రాజ్యాన్ని ఏలుతున్నారని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అంటున్నారని.. రైతుల చెప్పులు ఇంకా గట్టిగా ఉంటాయని తాను మంత్రికి చెప్పనన్నారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటలు వచ్చిన కరెంట్ ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మిగులు విద్యుత్ ఉండేలా చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధులో దగా.. రైతుబీమా -మిగతా 2 లో



## సుప్రీం దెబ్బతో దిగివచ్చిన పతంజలి

న్యూఢిల్లీ,
పతంజలి ప్రకటనల వివాదంలో సుప్రీం ఆదేశాలతో దిగివచ్చింది. భారీ ప్రకటనను ఇచ్చి క్షమాపణలు కోరింది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే...పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు -మిగతా 2 లో

## మళ్లీ బాలికలదే పైచేయి

- తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి
- ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత



తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ -మిగతా 2 లో



## కులగణన హామీపై బిజెపిలో భయం

- ఆర్థిక అసమానతలు గుర్తించడానికే సర్వే
- కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సతకం దీనిపైనేనని వ్యాఖ్య
- ఢిల్లీలో జరిగిన సదస్సులె రాహుల్ స్పష్టీకరణ

తరంగాలు -న్యూఢిల్లీ,

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 'సామాజిక-ఆర్థిక సర్వే' హామీపై ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ స్పష్టత ఇచ్చారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుకే సర్వే చేస్తామని తాము చెబుతున్నామని అన్నారు. సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని తాము చెప్పలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'సంపద సర్వే' హామీ రాజకీయంగా దుమారం రేపుతోంది. ప్రజల సంపద, నగల్ని దోచుకుని -మిగతా 2 లో



## రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తా

- హామీలు అమలు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా
- మళ్లీ ఎన్నికల్లో పోటీ కూడా చేయను
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి

తరంగాలు-సంగారెడ్డి,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయమని.. ఆయన ఇచ్చిన సవాలును తాను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హరీష్ రావు సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు

(మొదటి తరువాయి)

ప్రకటించారని రేవంత్ గుర్తుచేశారు. కడియం శ్రీహరిని, కావ్యను కాంగ్రెస్ పార్టీలోకి తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డి సభాముఖంగా ప్రకటించారు. చదువుకున్న కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించానని స్పష్టం చేశారు. హన్మకొండలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్ తోపాటు వరంగల్ ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మడికొండలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కడియం శ్రీహరి దగ్గర కోట్ల రూపాయలు చూసి ఎంపీ టికెట్ ఇవ్వలేదు.. ఆయన నిజాయితీని చూసి ఇచ్చామన్నారు. మీ బిడ్డ కడియం కావ్యను ఆశీర్వదించి.. భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందన్నారు. వరంగల్ పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తాం. వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్



డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాకతీయ యూనివర్సీటీని ప్రక్షాళన చేస్తాం. యూనివర్సీటీకి త్వరలోనే కొత్త వైస్ చాన్సలర్ ను నియమిస్తాం. వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. కల్వకుంట్ల ఫ్యామిలీ నుంచి తెలంగాణకు విముక్తి కల్పించాలని అన్నారు. కేసీఆర్ చర్చకు అసెంబ్లీకి రమ్మంటే.. పారిపోతుండు. దమ్ముంటే కేసీఆర్ కాళేశ్వరంపై చర్చకు రావాలి. మేం కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో.. కాళేశ్వరం ఎలా ఉందో చర్చిద్దాం అన్నారు. మామా అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిసిపడుతున్నారు. మోదీ, కేసీఆర్ నాణానికి బొమ్మ, బొరుసు లాంటి వారని రేవంత్ విమర్శించారు. ఇద్దరు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టారు. మోదీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నాడు.. పదేళ్లలో 20



కోట్ల ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించారు. మోదీ యువతతోపాటు రైతులను మోసం చేశాడు నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టాలని చూశాడు. దేశ సరిహద్దులో రైతులు పోరాటం చేసి మోదీ మెడలు వంచారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనలేదు కాజీపేటకు సోనియా కోచ్ ఫ్యాక్టరీ ఇస్తే.. మోదీ మహారాష్ట్రకు తరలించుకుపోయాడు. మోదీ దేన్నీ వదలలేదు.. అన్నింటిపై పన్నులు వేశారు. బీజేపీ వాళ్లకు మత పిచ్చి పట్టుకుంది. అభివృద్ధిపై మాట్లాడకుండా బీజేపీ వాళ్లు.. మత చిచ్చు పెట్టి మూడోసారి గెలవాలని చూస్తున్నారు. వరంగల్ లో రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలని, అందుకు మీరంతా సిద్ధమా అని అడిగారు.

# అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

(మొదటి తరువాయి)

ఉంటుందో.. ఊడుతుందో తెలియదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం మెడలు వచ్చి 420 హామీలను అమలు చేయించేలా పోరాటం చేస్తామన్నారు. జైళ్లకు భయపడే వ్యక్తి తాను కాదన్నారు కేసీఆర్. తాను జైళ్లకు బయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. నల్గొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మళ్లీ మీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం, నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జునసాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి అప్పగించారు. మీరంతా కళ్లారా చూశారు. మీ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హామీలు ఇచ్చారు. 420 హామీలు ఇచ్చి.. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు మీకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండించాం. ఇవాళ ఈ రోజు ఏమైంది? సాగర్‌లో నీళ్లు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియదు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయింది కరెంటు ? ఏమైంది కరెంటుకు ? వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమర్థులు రాజ్యమేలుతున్నరు.

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తా

(మొదటి తరువాయి)

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? అని ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం (ఎల్లుండి) అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. కాగా రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటానని, మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాను రుణమాఫీ చేస్తే.. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని హరీశ్‌కు సీఎం ప్రతి సవాల్ విసిరారు. మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో



నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తాము వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలకుగాను ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఏ హామీనీ కేసీఆర్ అమలు చేయలేదన్నారు. రెండుసార్లు చేసిన రుణ మాఫీ మిత్తికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు ఏ హామీ అమలు చేయని కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో కోదండం వేయాల్సిన అవసరం ఉందన్నారు. తాగుబోతు అప్పుల సంసారంలాగా రూ.3,900 కోట్ల లోటు బ్జడెట్‌ను తనకు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పగించారని, బాధ్యతగా వ్యవహరిస్తూ నాలుగు నెలల్లో రూ. 26 వేల కోట్ల కిస్తీలు, మిత్తి చెల్లించానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి రూ.1369 కోట్లు ఆర్టీసీకి చెల్లించామని వివరించారు. రూ.500లకు సిలిండర్ పథకం కింద రాష్ట్రంలో 40 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరుస్తున్నామని, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు పథకం కింద 44 లక్షల ఇళ్లలో వెలుగులు నింపుతున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయకపోతే తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 22,500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. రైతుల రుణాల వసూళ్ల కోసం డీసీసీబీ తదితర బ్యాంకులు రైతులపై ఒత్తిడి తెస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఏ అధికారి ఒత్తిడి చేసినా ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అసలు, మిత్తి నయా పైసలతో సహా చెల్లించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతుల నుంచి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రూ.500 బోనస్‌గా ఇచ్చి మరీ ప్రతీ గింజను కొంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరో

(మొదటి తరువాయి)

వస్తున్నాయి. అంటే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అవుతారు. అప్పుడు దేశానికి ఏం జరుగుతుంది?' అని మోదీ ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి పీఎం ఫార్ములాపై మోదీ మరింత లోతుగా మాట్లాడుతూ, ఏడాదికో ప్రధాని ఫార్ములా అంటే ప్రధాని కుర్చీని వేలానికి పెట్టడమే అవుతుందన్నారు. 'ఒక వ్యక్తి కుర్చీలో కూర్చుంటారు. ఆయన ఏడాది పదవీకాలం పూర్తయ్యేంత వరకూ తగ్గిన నలుగురు వేచిచూస్తుంటారు. ఇది చాలా భయానక ప్రతిపాదన. దేశాన్ని ధ్వంసం చేస్తుంది. ఇందవల్ల మీ స్వప్నాలు చెల్లాచెదురవుతాయని ర్యాలీకి హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి మోదీ అన్నారు. ఈనెల 26వ తేదీన లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరుగనుంది. బుధవారం సాయంత్రంతో ఈ విడత పోలింగ్ ప్రచారానికి తెరపడింది

# మళ్లీ బాలికలదే పైచేయి

(మొదటి తరువాయి)

బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు.

ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.


# కులగణన హామీపై బిజెపిలో భయం

(మొదటి తరువాయి)

అందరికీ పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతోందంటూ ప్రధానమంత్రి మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కూడా మోదీ విమర్శలకు దగ్గరగా ఉన్నాయనే అభిప్రాయానికి తావిచ్చింది. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఆ ప్రకారం ఒక వ్యక్తి మరణం తర్వాత ఆయన సంపదనలో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు వెళ్తుందని, తక్కిన 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇది తనకు న్యాయంగానే అనిపిస్తోందని పిట్రోడా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 'సంపద సర్వే' హామీపై కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు ఎందుకు బీజేపీ వారు భయపడుతున్నారని ప్రశ్నించారు. సర్వేతో అసలు సమస్య ఎంటో, ఎక్కడుందో తెలుస్తుందని అన్నారు. తాము అధికారంలోకి రాగానే తొలి నిర్ణయం దీనిపైనే ఉంటుందన్నారు. సమాజంలో అన్యాయానికి గురవుతున్న 90 శాతం మందికి న్యాయం కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుక సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన ఉద్దేశమని చెప్పారు. దేశభక్తులమని చెప్పుకునే వారికి సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన గురించి భయమెందుకని ప్రశ్నించారు. 70 ఏళ్ల తర్వాత చేపట్టనున్న కీలకమైన సర్వే ఇదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి ప్రధానిలో ఆందోళన మొదలైందని చెప్పారు. 90 శాతం భారతీయులకు అన్యాయం జరిగిందని, దీన్ని సరిచేయాలని తాను చెప్పినప్పటి నుంచి ప్రధాని, బీజేపీ తనపై దాడి మొదలుపెట్టినట్టు చెప్పారు. కచ్చితంగా తమది (కాంగ్రెస్) రివల్యూషనరీ మేనిఫెస్టో అని రాహుల్ స్పష్టం చేశారు.

# సుప్రీం దెబ్బతో దిగివచ్చిన పతంజలి

(మొదటి తరువాయి)



ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. 'ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం అని పతంజలి ప్రకటించారు. సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలు చేసింది. అంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. 'మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలని ఆదేశించింది.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఉచిత కంటి వైద్య శిబిరం..

-డాక్టర్ ఆళ్ళ రామ శేషయ్య జన్మదినం సందర్భంగా నిర్వహణ...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి :**
మిర్యాలగూడ అన్నపూర్ణ నేత్రాలయంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఆళ్ళ రామ శేషయ్య జన్మదినం సందర్భంగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇప్పటివరకు 70000 మందికి పైగా ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. శిబి రంలో 150మందికి పైగా రోజులకు ఉచితంగా వచ్చే పరీక్షలు చేసి మందులు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు,రోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- అసాంఘిక శక్తులకు సహకరించవద్దు
-మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి



**పినపాక /తరంగాలు**
ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు అని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం పినపాక మండలం లో సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో ఆదివాసీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.పిట్టతోగు వలస ఆదివాసీ గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. వలస ఆదివాసీలకు ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు జరిగే అవకాశం ఉంటుందని కావున అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే తెలపాలని కోరారు. అసాంఘిక శక్తులకు ఆశ్రమం కల్పించ వద్దని కోరారు. ఏజెన్సీలో అనేక ఆదివాసి గ్రామాల్లో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం చేగర్శల,జానంపేట,కిష్టాపురం,ఏడూళ్ళ బయ్యారం, పోలింగ్ కేంద్రాలను డి.ఎస్పీ రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది, టీఎస్పీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ ధరిత్రి దినోత్సవం

- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం
పర్యావరణాన్ని కాపాడుదాం




**తరంగాలు/కేసముద్రం/**
కేసముద్రం మండల ధనసరి గ్రామంలోని సెయింట్ జోన్స్ హైస్కూల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ రెడ్డి, మరియు .గుగులోతు నరేష్ (హెచ్ ఆర్ డి )రావడం జరిగింది,ట శోభన్ మరియు సంపత్ సార్.శివారెడ్డి ఈ కార్య క్రమంలో విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది డాక్టర్ మంగలాల్ మరియు డాక్టర్ నిర్మల పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం అదేవిధంగా ఓజోన్ పోరా కూడా దెబ్బతినకుండా కాపాడుకోవాలని చెప్పడం జరిగింది చెట్లను పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. యాక్షన్ యాడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..

-కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మాటల ఫుల్..చేతలు నిల్..
-ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు...
-బీజేపీని ప్రజలు విశ్వసించడంలేదు
-ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి మళ్లీ మోసం...
-అబద్దాల హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు...
-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..




**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
మోసపూరిత హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే సత్తా ఆ ప్రభుత్వానికి లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు బుధవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు రాగానే ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకసారి మోసపోతే అది నాయకుల తప్పు అవుతుందని, .. రెండోసారి కూడా మోసపోతే అది వందకు వందశాతం ప్రజలదే తప్పు అవుతుందన్నారు. అందుకే రెండోసారి మోసపోదామా అని ఈ సందర్భంగా ఆయన ప్రజలను ప్రశ్నించారు.మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ప్రజలకు తెలిసిపోయింది.బీజేపీని ప్రజలు విశ్వసించడంలేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు తెలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేసిన అబద్దాల హస్తం పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు ఎదురు చూస్తున్నారన్నారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డా. మారేపల్లి సుధీర్ కుమార్ కి అత్యధిక మెజారిటీ ఇస్తామన్నారు.ఈ



కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అరూరి రమేష్





**తరంగాలు-వరంగల్ జిల్లా బ్యూరో**
బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి నామినేషన్ వేయనున్న సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో గల ప్రముఖ ఆలయం భద్రకాళి అమ్మవారి వద్ద బి - ఫామ్ ఉంచి ప్రత్యేక పూజలు వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ నిర్వహించారు.అనంతరం ఆలయం నుండి నేరుగా వరంగల్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ...నాకూ బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర,పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలుమీరు నా మీద నమ్మకంతో అవకాశం కల్పించినందుకు పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తాను.25 వ తేదిన నామినేషన్ ర్యాలీ కి పార్లమెంట్ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున వరంగల్ కాషాయదళం కదిలి రావాలి. గురువారం జరగబోయే ర్యాలికి ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ,జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు.గురువారం మన ర్యాలీని చూసి కాంగ్రెస్ ఖతం అవుతుంది.వరంగల్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులతో వరంగల్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేసి భారీ మెజార్టీతో గెలిస్తున్నాం.ఏ సర్వేలు చూసిన విజయము బిజెపి పార్టీదే అని వస్తున్నాయి. అందుకే కాంగ్రెస్ నేతలు మచ్చ లేని నా మీద అవినీతి ఆరోపణలు చేస్తున్నారు.అవినీతి చేసి ఉంటే నిరూపించే ధైర్యం వారికి ఉందా. కాంగ్రెస్ పార్టీకి జనం లో ఆదరణ లేదు.100 రోజుల పాలనలో వారు చేతులెత్తేశారు.ప్రజల నుండి రైతుల నుండి వ్యతిరేకత మొదలైంది.దేశం, రాష్ట్రంలో మోడీ హవా నడుస్తోంది. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు బిజెపి కే వస్తాయి.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేరు. కాంగ్రెస్ రాగానే కరువు వచ్చింది.ఉమ్మడి వరంగల్ ని కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తున్నాం.మా నాయకుల సమిష్టి కృషి నా విజయానికి బాటలు వేస్తుంది.వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని



కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, హన్మకొండ, వరంగల్ మరియు భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు రావు పద్మ,గంట రవి కుమార్, నిశిధర్ రెడ్డి, తన కాళి ప్రసాద్ పదాదికారులు పాల్గొన్నారు..

# అవినీతికి మారుపేరు కాంగ్రెస్

-దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యం
-బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
అవినీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీఅని దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యమని బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు కాంగ్రెస్పై మండిపడ్డారు.బుధవారం రఘునాథపాలెం మండలం లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ దేశంలో కాంగ్రెస్ రెండు అవినీతిలో కూరుకుపోయాయని స్కాములకు కాంగ్రెస్ పెట్టింది పేరు అని దుయ్యబట్టారు. బిజెపి నీతివంతమైన పాలన అని ఎలాంటి అవినీతికి తావు ఇవ్వదని మరోసారి మోడీ రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మోడీ ప్రభంజనం ఉందని



తెలంగాణలో 12 సీట్లు ఖమ్మం గెలవబోతుందని అన్నారు. మూడోసారి మోడీతో కాంగ్రెస్ కనుమరుగు కావడం ఖాయమని ప్రజలు మోడీ పథకాలతో ఆకర్షితులవుతున్నారని బిజెపి బలం దేశంలో పెరిగిందని 400 సీట్లు లభించే విధంగా ప్రజలు సహకరిస్తున్నారు. మోడీ ప్రవేశపెట్టిన ప్రతి పథకం సామాన్యుడికి లబ్ధి చేకూర్చిందని ఆ పథకాలే ఖమ్మంలో గెలిపిస్తాయని పేర్కొన్నారు. బిజెపి ముస్లింలకు వ్యతిరేకమని కాంగ్రెస్ టిఆర్ఎస్ లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కానీ ఇప్పుడు త్రిబుల్ తలాక్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ముస్లిం మహిళలకు బిజెపి అండగా ఉందన్నారు. బిజెపి అందించే ఎన్నో సంక్షేమ పథకాల కారణంగా మహిళలు తమ స్వయం ఉపాధితో జీవించవచ్చని తెలిపారు. మండల అధ్యక్షులు పొట్లపల్లి నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుత్త వెంకటేశ్వర్లు, మండల ఇంచార్జి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అసంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఎం ప్రభాకర్ రెడ్డి, జ్వాలా నర్సింహా రావు,మండల ప్రధాన కార్యదర్శి భూక్యా బాలాజీ, హరిలాల్, సాయి, రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెండో సెట్ నామినేషన్ దాఖలు

## చేసిన డాక్టర్ కడియం కావ్య





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం రెండో సెట్ నామినేషన్ పత్రాలను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరే విదంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నామినేషన్ దాఖలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

లోక్ సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల రిటర్న్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఉదయం 10 : 49 నిమిషాలకు ఖమ్మం నెహ్రూ నగర్ లోని ఇంటి నుంచి బయలు దేరిన నామ నాగేశ్వరరావు 11 గంటలకు కొత్త కలెక్టరేట్ చేరుకుని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే లు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, కందాల ఉపేందర్ రెడ్డి, బాణోత్ మదన్ లాల్, జెట్పీ చైర్మన్ లింగాల కమల రాజు, మేయర్ నీరజ, ఉప్పల వెంకటరమణ తో పాటు జిల్లాలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున నామ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమ్మట వెంకన్న గౌడ్ కుటుంబానికి పరామర్శ

**- కేజీ కేఎస్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వి రమణ**

**- కే జి కే ఎస్ జిల్లా అధ్యక్షులు యామగాని,,మహబూబాబాద్ డివిజన్ గోపా అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్...**



**తరంగాలు/ కేసముద్రం/**

కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన సమ్మట వెంకన్న గౌడ్(చైతన్య మెస్) తల్లి సమ్మెట పూలమ్మ గుండె పోటు తో ఇటీవల మరణించారు.. కే జి కె ఎస్ జిల్లా బాధ్యుల ద్వారా విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ మహబూబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ , కే జి కె ఎస్ జిల్లా అధ్యక్షులు యామగాని వెంకన్న గౌడ్ తో కలిసి పరామర్శించారు...వెంకన్న తల్లి సమ్మెట పూలమ్మ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబం ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు...ఈకార్యక్రమ లో కే జి కే ఎస్ సొసైటీ అధ్యక్షులు నరేటి సత్తయ్య, గ్రామ గౌడ పెద్దలు కొమురయ్య గౌడ్ ,గొర్రె వెంకన్న, మొలుగాని సుధాకర్, తీగల శ్రీను, వల్లాల రాజేందర్ ,వంగ సురేందర్, వంశీ ,వల్లాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించండి

**- ఆర్ ఓ/ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**
**-ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం...**
**-ఎన్నికల సమస్యల ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 9701999645 ఏర్పాటు**



**వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ (తరంగాలు) వరంగల్ (తూర్పు)**

నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ఏ ఆర్ ఓ /బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏ ఆర్ ఓ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల ను దృష్టి లో ఉంచుకొని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని ప్రజల్లో ఎన్నికల అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకం గా టోల్ ఫ్రీ నెంబర్ 9701999645 ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 230 పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌకర్యార్థం కనీస మౌలిక వసతులు మే నెల మొదటి వారం లోగా పూర్తి చేయాలన్నారు. ర్యాంపులు, కుర్చీలు ఫర్నిచర్ ఎలక్ట్రిసిటీ తో పాటు త్రాగునీటి వసతులు ఉండేలా చూసుకోవాలని, వేసవి కాలం దృష్ట్యా ఓటర్లకు నీడను కల్పించడానికి తగు ఏర్పాట్లు చేయాలని వారం రోజుల ముందే వెబ్ కాస్టింగ్ కు సంబందించిన ఏర్పాట్లు చేయాలని, నియోజకవర్గ పరిధిలో 46 ప్రైవేటు పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , అందులో కనీస ఏర్పాట్లు ఉండేలా చూడాలని, పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్ల స్థితిగతులు పరిశీలించి ఏర్పాట్లు చేయాలని పోలింగ్ స్టేషన్ల నంబర్లు రాయడానికి వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద పెయింటింగ్ చేయాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి వీలుగా ఇప్పటికే 1511 మందికి ఫారం లు పంపిణీ చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ లను వినియోగించుకోవడానికి వీలుగా బల్దియా ప్రధాన కార్యాలయం ఎల్.బి కళాశాలలో కేంద్రాలను, స్ట్రాంగ్ రూం లను ఏర్పాటు చేసి సి సి కెమెరా లను అమర్చాలని 85 సం. పైబడ్డ వృద్దులు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకోవడానికీ వీలుగా (హెూం ఓటింగ్ కు) తగిన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల నేపథ్యం లో అభ్యర్థులు నిర్వహించే ఖర్చులను పగడ్బంది గా లెక్కించి రిజిస్టర్ లో నమోదు చేయాలని సహాయ వ్యయ అధికారిని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ ను ఇప్పటినుండే సంసిద్ధం చేసుకొని పెట్టుకోవాలని పోలింగ్ మెటీరియల్ నోడల్ అధికారికి కమీషనర్ సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు అజిత్ రెడ్డి, విజయలక్ష్మి రవికుమార్ మానస తో పాటు సూపరింటెంట్ బాకం సంతోష్ ఎన్నికల డిటి సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడిని ఆశీర్వదించండి

**-మచ్చలేని వ్యక్తిత్వం నాది**
**-మళ్లీ గెలిపించండి.. సేవ చేసుకుంటా**
**-ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి నామ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

నామినేషన్ తర్వాత కలెక్టరేట్ మీడియా పాయింట్ లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా రైతు బిడ్డను మీ వాడిని..25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను.. రెండు సార్లు ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించడంతో పార్లమెంట్ లో జిల్లా ప్రజా వాణి ని గొంతెత్తి వినిపించి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ బుధవారం అన్నారు. మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించాలని కోరుతున్నానని తెలిపారు.



తెలంగాణా బిల్లు పై మొదటి ఓటు వేసి తెలంగాణ సాధించిన దగ్గర నుంచి రాష్ట్ర విభజన సమస్యలు , ప్రాజెక్టులు, నిధులు, హక్కుల సాధనకు నిరంతరం శ్రమించానని నామ చెప్పారు. కేసీఆర్ ఆశీర్వదించి, బీఫామ్ ఇచ్చి, మీ వద్దకు పంపారు.. మళ్లీ మంచి మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం పార్లమెంటు లో కొట్లాడతానని, జిల్లా గొంతుకను వెలుగెత్తి చాటుతానని చెప్పారు. మచ్చలేని వ్యక్తిత్వం ఉన్న తనను ఎవరూ వేలెత్తి చూపించలేని తనను మళ్లీ గెలిపించి, ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఇంటి లో,ఆఫీసులో కుల, మతాలు, వర్గాల కతీతంగా అందర్నీ కలుపుకుపోయి పనులు చేశానని చెప్పారు. కేసీఆర్ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు సాదించేందుకు మంచి మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని, అందరికీ అందు బాటులో ఉండే తనను ఆశీర్వదించాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు,సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్,మేయర్ నీరజ, పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు ని కలిసిన మహేష్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి**

ఇటీవల నేషనల్ హ్యూమన్ రైడ్ జిల్లా అండ్ జస్టిస్ మూమెంట్ వరంగల్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ) గా 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన అడుప మహేష్ బుధవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలను కంటికి రెప్పలా ఎల్లవేళలా గుర్తిస్తుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ఒక ఆడబిడ్డను పార్లమెంటు సభల్లో పంపించే బాధ్యత కార్యకర్తలందరికీ ప్రజలందరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రాజేందర్. మచ్చర్ల స్టాలిన్ ఎస్ కే ఆఫీజ్. తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper

## జన జాతర సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి**
వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ నుండి సుమారు 500 మంది వివిధ గ్రామాల నుండి వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. 14డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ సభకు బయలుదేరారు అనంతరం పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య విజయాన్ని కోరుతూ జన జాతరకు కు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడిగోప్పల సామేశ్వర్. ఎండి జావిద్. సౌరం అభిలాష్. పత్రి రాజేష్. శంకర్. త్రికోవెల శ్రీను. తాళ్ల పెల్లి రాకేష్. పైసా మహేష్. కొలిపాక సత్యం, ఈర్ల రాజేందర్. పిట్ట నగేష్. ఆర్మూర్ కుమార్. సంగెపు రవికుమార్. ఓర్సు అంజయ్య. ల్యాగల్ల బిక్షపతి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గున్నారు

## జాతర సందర్భంగా పూజలో పాల్గొన్న 125 డివిజన్ కార్పొరేటర్




**తరంగాలు -కుత్బుల్లాపూర్**
గాజులరామారం రోడా మేస్త్రి నగర్ .బి పరిధిలో మధుర మీనాక్షి అమ్మవారు మరియు వీరభద్ర స్వామి జాతర సందర్భంగా పూజలో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో సింగారం మల్లేష్ నవీన్ వీరా ఆలయ కమిటీ సభ్యులు భూపాల్ మంజునాథ్ కుమార్ నవీన్ సురేష్ చందు వేణు కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మోషన్ కాలేజీ విద్యార్థులు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
బుధవారం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటా మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుబి ఎగరవేయడం జరిగింది అని కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను,ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు. మోషన్ జూనియర్ కాలేజీ స్టేట్ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులలో ఎం పి సి లో గుండవేణి అశ్విత,కొడుపాక ప్రహర్షిత,జక్కుల ధమాన్,రాచర్ల హాసిక,గుడి వంశీప్రియా,కందకట్ల సుకన్య,బూర్గ వర్షని,దుంపేటి శ్రీనిహా,మర్రి హేమంత్ కుమార్,కొత్తపల్లి వర్షిణి,లింగాల మనస్విని,శామంతుల శ్రీనిధి,అమరగొండ రిషిత,భైరి శ్రీహర్షిత్,ముత్తుజు నాయిని లు బై పి సి లో సాగుప్త మహావీన్,బండి రేణుక,గండ్ర షణ్ముఖశ్రీ,సోఫియా టాబస్సుమ్,భూక్య హాశ్విక,బొమ్మ రిషిత,బొమ్మకంటి నిహారిక లు స్టేట్ ర్యాంకులు సాధించిన వారిలో ఉన్నారని చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు

## వధూవరులను ఆశీర్వదించిన కసిరెడ్డి



ఆమనగల్లు మండల కేంద్రంలోని మానస గార్డెన్ లో మాజీ సర్పంచ్ వెంకటయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బాబా,కాలే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలో సమస్యలు ఉంటే నేరుగా తెలపండి


**- పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు**







**పినపాక /తరంగాలు**
గ్రామపంచాయతీలో సమస్యలు ఉంటే నేరుగా తనకు నేరుగా గాని లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాని తెలియజేయాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు మండల ప్రజలను కోరారు. బుధవారం పినపాక మండలం జగ్గారం, పాండురంగాపురం, పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో పర్యటించారు. జగ్గారం గ్రామంలో ఆదివాసీ సంఘం నాయకులు గోగ్గల రామకృష్ణ దొర తమ గ్రామపంచాయతీలో సమస్యలు ఉన్నాయని ఎంపీఓ కు తెలపడంతో ఆ ప్రాంతానికి వెళ్లి నేరుగా గ్రామస్తులు వాడికి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో ఎన్ని సార్లు పంచాయతీలకు చెప్పిన ప్రయోజనం లేదని ఆయన ముందు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదన విన్న ఎంపీఓ వెంటనే సమస్యను పరిష్కరించాలని, వెంటనే తాగునీరు అందించాలని స్థానిక సెక్రటరీని ఆదేశించారు. తమ సమస్య తెలిపిన వెంటనే స్పందించిన ఎంపీఓ కు గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పలు గ్రామపంచాయతీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి సమస్య పైనే కాకుండా గ్రామపంచాయతీలలో పంచాయతీ విధులను సైతం నిర్వహించాలని సెక్రటరీలకు సూచించారు. చెత్తను డంపింగ్ షెడ్ లకు తరలించడం తప్పనిసరి అని తెలియజేశారు .అనంతరం వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చంద్రకుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు







**పినపాక /తరంగాలు**
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 54 శాతం మంది ఉత్తీర్ణులు అయినట్లుగా ప్రిన్సిపల్ శేషుబాబు తెలియజేశారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో 59 శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జానీ 957 మార్కులు, బైపీసీలో జయలక్ష్మి 855 మార్కులు ,సీఈసీలో నరేంద్ర 574 మార్కులు, హెచ్ఇసిలో రాకేష్ 625 మార్కులు సాధించినట్లుగా తెలియజేశారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో జస్వంత్ 453 మార్కులు, బైపీసీలో ఐశ్వర్య 386 మార్కులు, సీఈసీ లో సంగీత 318 మార్కులు, హెచ్ఈసిలో సందీప్ 310 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో భద్రాద్రి జిల్లాకు తొమ్మిదవ స్థానం

**-హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
బుధవారం ఫలితాలు ప్రకటించిన సందర్భంగా ఇంటర్మీడియట్ అధికారి సులోచనా రాణిని ఫలితాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4015 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా 2491 మంది, 5276 మంది బాలికలు హాజరు కాగా 4065 మంది మొత్తం 9291 మంది పరీక్షలకు హాజరు కాగా 6556 మంది ఉత్తీర్ణతతో 70.56 శాతంతో రాష్ట్ర స్థాయిలో 9వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మొదటి సంవత్సరంలో 4563 మంది బాలురు హాజరు కాగా 2016 మంది, 5643 మంది బాలికలకు 3580 మంది మొత్తం 10206 హాజరుకాగా 5596 ఉత్తీర్ణత తో 54.84 శాతం సాధించినట్లు చెప్పారు. మొదటి సంవత్సరం వృత్తి విద్యా కోర్సులో 1163 మంది బాలురు హాజరు కాగా 434 మంది, 1272 మంది హాజరు కాగా 780 మంది మొత్తం 2435 మంది విద్యార్థులు హాజరు కాగా 1214 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సు 2వ సంవత్సరంలో 846 మంది బాలురకు 542 మంది, 1095 మంది బాలికలకు 889 మంది మొత్తం 1941 మంది విద్యార్థులు హాజరు కాగా 1431 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను, అధ్యాపకులను, సిబ్బందిని ఆమె అభినందించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ కలగాలని ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న సంవత్సరంలో మన జిల్లా ప్రథమ స్థానం సాధించే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు.

# జన జాతర సభకు భారీగా తరలి వచ్చిన 58వ డివిజన్ కార్యకర్తలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
బుధవారం మడికొండలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర భారీ బహిరంగ సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 58వ డివిజన్ నుండి డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి చిన్న , తాళ్లపల్లి రవీందర్(జే కే)ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు. తాళ్లపల్లి చిన్న మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేస్తున్నామని అన్నారు, మాయ మాటలు చెప్పే బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులను ఓట్లు అడగడానికి వస్తే తరిమి కొడతామని అన్నారు.. త్వరలోనే కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి చిన్న, తాళ్లపల్లి రవీందర్ (జే కే) తాళ్లపల్లి ప్రసన్న, మేరీ, ఇమ్మడి సుజాత, మంద మైత్రి, నల్ల రోజా, మండల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# ప్రణాళికాబద్ధంగా పోలింగ్ కు సన్నద్ధం కావాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్...
-పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన పై ప్రత్యేక శ్రద్ధ..
-ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలను సన్నద్ధం చేయాలి...
-ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు...
-ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు...
-పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్...









**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఏప్రిల్ 26వ తేదీ నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈవీఎం యంత్రాల పై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపొందించి, ఇంటి వద్ద ఓటింగ్ దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని సూచించారు. 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి అనుమానాలకు దారి తీసే విధంగా అధికారుల వ్యవహారం ఉండవద్దని అన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట, నర్సంపేట ఏఆర్ ఓ లు సిదం దత్తు, కృష్ణవేణి, జిల్లా నోడల్ అధికారులు కౌసల్యాదేవి, రామి రెడ్డి, సంజీవ రెడ్డి, సత్య వాణి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన




**తరంగాలు/వనపర్తి**

ఇందిరమ్మ రాజ్యం లో ప్రజలకు ప్రజాపాలన చేరువ చేయాలన్న ఉద్దేశంతో... గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం మెరుగుపడుతో పాటు ప్రజల వ్యయ, ప్రయాసలు దూరమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వారి వారి సమస్యలను నమోదు చేయించవచ్చన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరి కోసం, కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు సైతం ఈ కార్యాలయంలో అందించవచ్చునని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి మండల స్థాయి క్యాంపు కార్యాలయాన్ని ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ క్యాంపు కార్యాలయంలో వనపర్తి లోని ఎమ్మెల్యే ప్రధాన క్యాంపు కార్యాలయంకు సంబంధించిన వ్యక్తులు పనిచేస్తారని ఎప్పటికప్పుడు మండల స్థాయి క్యాంపు కార్యాలయం సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఓమేష్ మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ప్రస్తుత మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, ప్రకాష్, బెస్త నారాయణ, లక్ష్మారెడ్డి, సొన్నతిరమేష్, రవినాయక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాటున గన్ పేలి డిఎస్పీ మృతి



**తరంగాలు/భద్రాచలం**

ప్రమాదవశాత్తు తుపాకీ పేలడంతో సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ మృతిచెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్ప 81వ బెటాలియన్‌లో చోటు చేసుకుంది. డీఎస్పీ శేషగిరిరావు కిందపడటంతో గన్ పేలింది. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. బెటాలియన్ సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డీఎస్పీ మృతిచెందారు.

## మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

-ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఫీజు చెల్లింపు



**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సెంకడియర్ పరీక్షలు జరగనున్నాయి. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఆయా కాలేజీల్లో స్వీకరించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించి కూడా ఇదే సమయంలో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 100, రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఇంటర్ ఫస్ట్, సెంకడియర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ 64.19 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డి జిల్లా టాప్ లో నిలిచింది. 2023 ఫలితాలతో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది.

## వధూవరులను ఆశీర్వదించిన కసిరెడ్డి




**తరంగాలు-ఆమనగల్లు**

ఆమనగల్లు మండల కేంద్రంలోని మానస గార్డెన్ లో మాజీ సర్పంచ్ వెంకటయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బాబా,కాలే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# లారీల్లో అధిక లోడ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు సరుకులు ఎగుమతి చేసే లారీల్లో నిబంధనలకు విరుద్ధంగా లోడింగ్ చేసుకొని రవాణా చేస్తున్నారని కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లి అశోక్ బుధవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అల్లి అశోక్ మాట్లాడుతూ మార్కెట్లో వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకులు 12 టైర్ల లారీలో 25 టన్నుల బరువు, 14 టైర్ల లారీలో 31 టన్నులు, 16 టైర్ల లారీలో 35 టన్నుల బరువు వరకే సరుకులు లోడింగ్ చేసి రవాణా చేయాల్సి ఉందని తెలిపారు. ఇందుకు విరుద్ధంగా కేసముద్రం మార్కెట్లో ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకున్న 12 టైర్ల లారీలో 45 టన్నులు, 14 టైర్ల లారీలో 55 టన్నులు, 16 టైర్ల లారీలో 60 టన్నులు అధిక లోడు చేసి రవాణా చేస్తున్నారని ఆరోపించారు. నిబంధన ప్రకారం నడిపించే కేసముద్రం లోని తమ లారీలను వ్యాపారులు అద్దెకు తీసుకోకుండా నిబంధనలను పాటించని ఇతర ప్రాంతాల్లోని లారీలను కిరాయికి తెచ్చుకుంటున్నారని తెలిపారు. అధికలోడుతో వెళ్తున్న లారీల వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. అలాగే పరిమితికి మించి సరుకుల బస్తాలు ఎత్తుగా లోడింగ్ చేసి రవాణా చేయడం వల్ల విద్యుత్ వైర్లు తెగిపోతున్నాయని, రవాణా కు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకొని కేసముద్రంలో నిబంధనలను పాటించని అధిక లోడింగ్ లారీలను నివారించాలని కోరారు. అలాగే రవాణా శాఖ నిబంధన ప్రకారం నడిపించే తమ లారీలను అద్దెకు తీసుకునే విధంగా చర్యలు తీసుకొని తమకు ఉపాధి కల్పించాలని కోరారు. ఆయన వెంట అసోసియేషన్ బాధ్యులు గుగులోత్ వీరన్న, బానోత్ మాన్ సింగ్ ఉన్నారు.


KESAMUDRAM LORRY OWNERS ASSOCIATION
Regd No: 316 OF 2021

President: A. Ashok
Vice-President: Goutham Kumar
General Secretary: G. Ravikumar
Treasurer: Ch. Ramakrishna

Ref:
Date:

[illegible]

# బిజెపి, బిఆర్ఎస్‌లకు డిపాజిట్లు రావు

-ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ గెలవాలి
-మంత్రి ఉత్తమ్ పిలుపు



**తరంగాలు-నల్లగొండ,**

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఉండదన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీని నల్లగొండ పార్లమెంట్ నుంచి రఘువీర్‌కు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం ఇండియా కూటమి గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోదీ వారి ఆదాయాన్ని తగ్గించారని ఆరోపించారు. బీజేపీ వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎన్నికల తర్వాత కొత్త రేషనకార్డులు ఇస్తామన్నారు. సాగర్‌లో 35 వేల ఎకరాలు ఎత్తిపోతల ద్వారా సాగవుతుందని వాటి పూర్తి మరమ్మతు బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. నెల్లికల్లు ఎత్తిపోతలను రూ. 200 కోట్లతో రెండేళ్లలో పూర్తి చేసి ఏడు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు లక్షల ఎకరాలకు, సాగర్ ప్రజలకు సాగునీరు అందించిన ఘనత తమదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులు కట్టిందన్నారు. పోడుభూముల చట్టం ద్వారా రాష్ట్రంలో 8 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. స్వామినాథన కమిషన ఏర్పాటును మోదీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని మంత్రి ఉత్తమ్ అన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడి సమన్వయంతో పని చేసి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు.

# ఇల్లందలో ఘోర రోడ్డు ప్రమాదం

**- బస్సును ఢీ కొట్టిన ద్విచక్రవాహనం....**
**-ముగ్గురు యువకులు స్పాట్ డెడ్...**
**-మరొకరు చికిత్స పొందుతూ మృతి..**











**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

నలుగురు యువకుల ప్రాణాలను బస్సు రూపంలో మృత్యువు కబలించింది. నిర్లక్ష్యపు ప్రయాణానికి నాలుగు ప్రాణాలు గాల్లో కలిసాయి.వరంగల్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ హృదయ విదారక ఘటన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులో జరిగింది. వర్ధన్నపేట నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు వర్ధన్నపేట వైపు వస్తున్న ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు చికిత్స పొందుతూ వరంగల్ ఎంజిఎం లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతులు వరుణ్ తేజ, సిద్దు,గణేష్, అనిల్ కుమార్ లుగా పోలీసులు గుర్తించారు. ప్రమాద సమయంలో ద్విచక్ర వాహనంపై నలుగురు యువకులు ప్రయాణించారు. మృతులు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందినవారు కాగా యువకుల మృతితో వారి కుటుంబ సభ్యుల రోదన వర్ణనాతీతంగా మారింది. దీంతో ఇల్లంద గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.







# ఇంటర్‌లో ఫెయిల్

## ఇద్దరు అమ్మాయిల బలవన్మరణం



**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో ఇంటర్ ఫస్ట్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. అయితే కొంతమంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడుతున్నారు. తాజాగా ఇంటర్ ఫెయిల్ అయినందుకు ఇద్దరు అమ్మాయిలు తనువు చాలించారు. మెదక్ జిల్లా శేరిపల్లిలో ఇంటర్ సెకండియర్ బాలిక పంబాల రమ్య ఉత్తీర్ణత సాధించలేదు. మనస్తాపానికి గురైన ఆమె.. గ్రామ శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఖమ్మం జిల్లా ముదిగొండలో వాకదాని వైశాలి (17) ఇంటర్ ఫస్ట్ ఈయర్ చదువుతుంది. ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఫెయిలైతే సప్లిమెంటరీలో పాస్ కావొచ్చు కానీ జీవితం తిరిగి రాదంటూ లెక్చరర్లు చెబుతున్నారు.

# కెసిఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం

**-ఒకదానిని మరోటి ఢీకొన్న వాహనాలు**
**-ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం**
**-బస్సును ఆపి కెసిఆర్‌ను కలిసిన రైతులు**




**తరంగాలు-హైదరాబాద్,**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం జరిగింది. ఆయన వాహన శ్రేణిలోని కార్లు ఒకదానిని మరొకటి ఢీకొన్నాయి. ఇలా మొత్తం 8 కార్లకు ప్రమాదం జరిగింది. నల్గొండ జిల్లా వేములపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. కాన్వాయ్ లో ఉన్న వారికి ముప్పు తప్పినట్లుగా తెలిసింది. ఈ 8 వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నట్లుగా తెలుస్తోంది. ముందు వెళ్తున్న కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడమే ప్రమాదానికి కారణమని అంటున్నారు. బస్సు యాత్ర, రోడ్ షోల ద్వారా లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మాజీ సీఎం కేసీఆర్ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. తొలిరోజైన నేడు మిర్యాలగూడ నుంచి ప్రారంభమైన కేసీఆర్ బస్సు యాత్ర వచ్చే నెల పదో తేదీన సిద్దిపేట బహిరంగ సభతో ముగుస్తుంది. నల్గొండ జిల్లాలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగుతుండగా.. ఆయన బస్సును ఆపి నల్గొండ మండలం ఆర్జాలబాయి రైతన్నలు తమ గోడు వినిపించారు. ఐకేపీ సెంటర్ నుంచి గన్నీ బ్యాగుల ప్రదర్శన చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. 20 రోజుల నుంచి కల్లాల్లో వడ్లు పోసుకొని కూర్చున్నామని ధాన్యం ఎవరూ కొనడం లేదని ఆవేదన చెందారు. కరెంటు లేదని రైతు బతుకు అంతా ఆగమైందని కేసీఆర్ కు ఫిర్యాదు చేశారు. మీరున్నప్పుడు ఎండాకాలం కుడా నీళ్లు మత్తళ్లు దుంకేవి.. మీరు ఉన్నప్పుడే మంచిగుండే సార్.. మల్లా మీ పాలనే రావాలని నినాదాలు చేశారు. రైతు బంధు లేదు.. 500 బోనస్ అన్నరు అది బోగస్ అయింది.. మేం పండించి కల్లంల పోసిన ధాన్యాన్ని కొంటలేరు. ఇగ బోనస్ ఏమిస్తారు సార్. కాంగ్రెస్ పాలన అంత బోగస్ పాలన అయ్యిందని రైతన్నలు గోడు వెళ్లబోసు కున్నారు. పోరాడి సాధించుకుందాం నీళ్లు, కరెంటు మళ్లా తెచ్చుకుందాం పోరాటానికి సిద్ధంగా ఉండండి అని కేసీఆర్ పిలుపు ఇచ్చారు. అంతకుముందు అన్నెపర్తి దగ్గర కూడా కేసీఆర్ ను ఆపి ఇదే తరహాలో రైతన్నలు తమ గోడు వెల్లబోసుకున్నారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు


## ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని,బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ఏప్రిల్ 26 నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని,వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో క్యూలైన్ల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని,మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కువినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారు, అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు. ఇంటి వద్ద ఓటింగ్ కోసం దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు.మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు.పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. , పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ లను పోలింగ్ పూర్తయిన అనంతరం అభ్యర్థుల ముందు క్లోజ్ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పోలింగ్ కు ఈవీఎంలను సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు.నామినేషన్ల పరిశీలన,నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోటు పాటు లేకుండా చూసుకోవాలని తెలిపారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా,వెంకట్ రెడ్డి ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ పరకాల ఆర్డీవోలు వెంకటేష్,నారాయణ,ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యం

**తరంగాలు-విజయవాడ,**



రాష్ట్రంలో ఐదేళ్లు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు నేతలు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని టీడీపీ నేత బోండా ఉమా విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు పవన్ కళ్యాణ్ వంటి నాయకులను పోలీసులు వేధించారన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక, నామినేషన్‌లు వేశాక కూడా పోలీసులు అరాచకాలు ఆగలేదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో కొంతమంది పోలీసులు టీడీపీ అభ్యర్థులపై అనేక కేసులు పెట్టారన్నారు. తప్పుడు కేసులు పెట్టారనేందుకు తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. సీఎం పరిధిలో పోలీసులు లేరనే విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు పనిచేయాలన్నారు. సజ్జల, మరో గొట్టంగాడు చెప్పాడని తమపై అక్రమ కేసులా అంటూ విరుచుకుపడ్డారు. నిన్న ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందన్నారు




# లవ్‌మీ చిత్రం విడుదల వాయిదా

టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..ఏమవుతుందనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్నికల హంగామా, విపరీతమైన ఎండలు, దానికి తోడు ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు ఒక దానితో పోటీ పడి మరోటి ఇలా చాలా అడ్డంకులు ఎదురవుతుండడంతో సినిమా చూడటానికి ప్రేక్షకులు వస్తారా అని చిన్న సందేహంతో వాయిదా వేసినట్టుగా తెలుస్తోంది. ఈ హడావుడి అంతా ముగిశాక మే 25న లవ్ మీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

# సలార్ 2లో కియారా అద్వానీ స్పెషల్ సాంగ్..!




స్టార్ హీరో ప్రభాస్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ సలార్ . గతేడాది డిసెంబర్ 22న విడుదలైన సలార్ పార్టు 1 బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇప్పుడిక ప్రభాస్ అభిమానుల ఫోకస్ అంతా సలార్ 2 పైనే ఉంది. సీక్వెల్ ఏప్రిల్‌లో సెట్స్‌పైకి వెళ్తుందని ఇప్పటికే అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. కాగా సీక్వెల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ స్పెషల్ సాంగ్‌లో కనిపించబోతుందని తాజాగా ఓ వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ క్రేజీ వార్తపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై ప్రభాస్, కియారా అద్వానీ జోడీ మెస్మరైజింగ్‌గా అనిపించడం పక్కా అయిపోయినట్టే. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కిన సలార్ పార్టు 1లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, బాబీ సింహా కీలక పాత్రల్లో నటించారు. హెూంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది.

# శబరి లాంటి పాత్ర ఎప్పుడూ చేయలేదు: వరలక్ష్మి శరత్‌కుమార్




కోలీవుడ్ బ్యూటీ వరలక్ష్మి శరత్‌కుమార్ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ శబరి . మల్టీలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ మూవీకి అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్నాడు.రేసీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం మే 3న గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది వరలక్ష్మి శరత్‌కుమార్ అండ్ టీం. ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో చిట్ చాట్ చేసింది. తాను చేస్తున్న నెగెటివ్ షేడ్స్ పాత్రల కంటే కొత్త కోణాన్ని ఆవిష్కరించేలా శబరి పాత్ర ఛాలెంజింగ్‌గా సాగుతుందని వరలక్ష్మి శరత్‌కుమార్ చెప్పింది. తాను గతంలో ఇలాంటి పాత్ర ఎప్పుడూ చేయలేదని చెప్పింది. శబరిలో తల్లీకూతుళ్ల బావోద్వేగం చాలా కీలకంగా సాగుతుందంది. శబరి స్క్రీన్ ప్లేపై నడిచే సినిమా. ప్రేక్షకులను థ్రిల్‌ను అందిస్తుంది. కథకు తగ్గట్టుగా యాక్షన్ పార్టును మలచడం జరిగిందని చెప్పుకొచ్చింది. ఈ మూవీలో వరలక్ష్మి సింగిల్ మదర్‌గా కనిపించనుంది. రాబోయే రోజుల్లో ఛాలెంజింగ్ రోల్స్ చేసేందుకు రెడీగా ఉన్నానంది. మేకర్స్ ఇప్పటికే శబరి ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఓ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. వరలక్ష్మి శరత్‌కుమార్ బైక్‌పై స్టైలిష్ గా రైడ్ చేస్తున్న విజువల్స్ ఆకట్టుకుంటుండగా.. మరోవైపు కూతురితో కలిసి అటవీ ప్రాంతంలో ఉన్న ఓ ఇంటికొస్తుంది. అయితే ఆ ఇంట్లోకి గుర్తు తెలియని ఆగంతుడు ప్రవేశిస్తాడు. ఇంతకీ ఆ ఇంట్లో ఏం జరిగిందనేది వీడియోలో సస్పెన్స్ లో పెట్టాడు డైరెక్టర్. శబరి చిత్రంలో గణేశ్ వెంకట్రామన్, మిమే గోపి, సునయన, శశాంక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మహర్షి కొండ్ల సమర్పణలో మహేంద్ర నాథ్ కొండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీలో బేబి కృతిక, రాజశ్రీ నాయర్, భద్రమ్, ఫణి, కృష్ణ తేజ, ప్రభు, అర్చన అనంత్, కేశవ్ దీపక్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు

# విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు VS10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# దేవరకొండతో ప్రశాంత్ నీల్ భేటీ సినిమా కోసమేనా అన్న ఊహాగానాలు



కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీస్టార్'గా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన దృష్టి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్‌పైనే ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ వచ్చిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆయన్ని కలిశారు. దీంతో వీరిద్దరి కాంబోలో కొత్త ప్రాజెక్ట్ ఉండొచ్చని పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో నిజం లేదని వాళ్ల టీమ్స్ క్లారిటీ ఇచ్చాయి.'సలార్'తో గతేడాది విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఘన విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా 'సలార్ శౌర్యంగపర్వం' రూపుదిద్దుకోనుంది. ఎపిక్ యాక్షన్ మూవీగా సిద్ధం కానున్న ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సలార్ 2' చివర్లో కనిపిస్తారని.. ఆయన రోల్ సినిమాలో ఆసక్తిగా ఉండనుందని టాక్. దీనిపై టీమ్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ కలిసింది కొత్త సినిమా కోసం కాదని.. 'సలార్ 2' కోసమేనని పలువురు అంటున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**